సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి, నాయకులు, అధికారులు

నర్సాపూర్: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సంక్షేమ సంబరాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోరాటం చేసి సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పోడు భూములకు వచ్చే నెలలో పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి సమ పాళ్లలో ప్రాధాన్యత ఇస్తు ముందుకు సాగుతున్నారని చెప్పారు. కాగా కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసంఘటిత కార్మిక బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అడిషనల్ డీఆర్‌డీఓ భీమయ్య, జిల్లా మైనారిటీ అధికారి జెంలానాయక్, ఏపీఎం గౌరీశంకర్, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, పలువురు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జోగిపేట లక్ష్మీనర్సింహా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో శుక్రవారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ టేక్మాల్ మండలానికి 71 కల్యాణలక్ష్మి చెక్కులను అందించినట్లు డిప్యూటీ తహసీల్దార్ మధుసుదన్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్వేత చంద్రశేఖర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజయ్యగౌడ్, టేక్మాల్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, నాయకులు రాజేశ్‌గౌడ్, సర్దార్, ఈశ్వరప్ప, శ్రీను, మహేందర్, దుర్గయ్య, రమేశ్‌నాయక్, బాగయ్య, బర్దిపూర్ శ్రీశైలం, పాండ్యానాయక్, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాఠ్యపుస్తకాల పంపిణీ



పుస్తకాలు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఎంఈఓ కార్యాలయం నుంచి వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పుస్తకాలను తీసుకెళ్లారు. మూడు రోజుల్లో పాఠశాలల తెరుచుకోనుండగా పూర్తిస్థాయిలో పుస్తకాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి విడతలో 60 శాతం పుస్తకాలు వచ్చాయని మిగతా 40 శాతం పుస్తకాలు త్వరలోనే వస్తాయని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు.

జై భారత్ సేవా సమితి ట్రస్ట్ ఏర్పాటు



నిత్యావసర వస్తువులు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో జై భారత్ సేవా సమితి ట్రస్ట్‌ను ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులుగా పట్లోరి పోగుల రాజు, రాచర్ల అశోక్, మేడి శ్రీనివాస్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు. ట్రస్ట్ ఏర్పాటు చేసిన వెంటనే చిన్నశంకరంపేటలో ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన డప్పు నర్సింలు కుటుంబ సభ్యులకు నిత్యావసర వస్తువులతో పాటు బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, చాకలి పరశురామ్, ప్రవీణ్, ఏల్లం పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థి ప్రతిభ



బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థిని రవళి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమ్మరి రవళి కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరాటే మాస్టర్ గణేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో చెప్పారు. ప్రస్తుతం విద్యార్థిని రవళి పదో తరగతిలోకి ప్రవేశించింది. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడం ద్వారా మండలం నుంచి ఈ ఘనత సాధించిన మొదటి మహిళగా నిలిచిందని, వీరిని చోటో ఖాన్ కరాటే క్లబ్ ఫౌండర్, డైరెక్టర్ నగేశ్ మాస్టర్ అభినందించినట్లు తెలిపారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మురళీయాదవ్

నర్సాపూర్: సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ సూచించారు. ఆయన శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. పనుల్లో నాణ్యత పాటించాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

బీజేపీ బలోపేతానికి చర్యలు



సమావేశంలో పార్టీ నాయకులు

నర్సాపూర్: నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నామని పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పార్టీకి చెందిన ఆయా మోర్చాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీకి చెందిన ఆయా విభాగాల మోర్చా ప్రతినిధులతో త్వరలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ అధిష్టానం సూచనల మేరకు పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు పకడ్బందీగా చేపడుతున్నామని చెప్పారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్, మండల రూరల్ ఇన్‌చార్జ్ బాల్‌రెడ్డి, ఆయా మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని గిరిజనుల ఆందోళన



ఆందోళన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

నర్సాపూర్: తమ గురుస్వామి రోడ్డు ప్రమాదంలో మరణించాడని అతని కుటుంబానికి న్యాయం చేయాలని మండలంలోని తుల్జరాంపేట తండాకు చెందిన గిరిజనులు శుక్రవారం నిరసనకు దిగారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సంక్షేమ సంబరాల కార్యక్రమాన్ని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయగా గిరిజనులు అక్కడి వచ్చి ఫంక్షన్ హాల్ ఎదురుగా తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. తుల్జరాంపేటకు చెందిన తమ గురుస్వామి పాత్‌లోత్ చక్రు(44) గురువారం ఓ తండాలో జెండా పండగ నిర్వహించి, రాత్రి ఇంటికి తన మోపెడ్‌పై వస్తుండగా రెడ్డిపల్లి రైస్‌మిల్లు సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వచ్చిన బోలెరో వాహనం ఆయనను ఢీ కొట్టిందని గిరిజనులు చెప్పారు. రోడ్డు ప్రమాదంలో చక్రు మరణించాడని వారు వివరిస్తూ వాహనం యజమానిని అరెస్టు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. సభ పూర్తయ్యాక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గిరిజనులను లోపలికి పిలిచి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. చక్రు కుటుంబానికి ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో గిరిజనులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

లీకేజీతో తాగునీరు కలుషితం



గడిపెద్దాపూర్ శివారులో లీకేజీ అవుతున్న భగీరథ పైపులైన్

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో భగీరథ పైపు లైన్ పగిలి తాగు నీరు వృథాగా పోతుందని స్థానికులు చెప్పారు. వారం రోజులుగా తాగునీరు వృథాగా పోతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తాగునీరు వృథాగా పోవడమే కాక నీరు కలుషితమవుతుందన్నారు. పైపులైన్ ద్వారా ట్యాంకులోకి నీరు చేరుతుంది. ఈ పైపు పగిలి నీరు పోతున్నా.. ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మరమ్మతులు పనులు చేపట్టాలన్నారు.

శభాష్‌పల్లిలో ముగిసిన ఉత్సవాలు



బోనాలతో గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని శభాష్‌పల్లిలో మూడు రోజులుగా కొనసాగుతున్న గ్రామదేవతల ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. అఖరి రోజున గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు శివసత్తుల పూనకాలు, పోతరాజు గావులతో బోనాలు సమర్పించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు పార్వతీసత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా పల్లె దవాఖానా

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో నిర్మించిన పల్లె దవాఖానా ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కౌడిపల్లి సబ్‌సెంటర్ పల్లె దవాఖాన కోసం ప్రభుత్వం రూ. 20లక్షలు మంజూరు చేసింది. దీంతో సీహెచ్‌సీ గ్రౌండ్‌లో నిర్మించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా త్వరలో పల్లె దవాఖానను అధికారులు ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.

విద్యాధరి క్షేత్రంలో ఎమ్మెల్సీ పూజలు



అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

వర్గల్(గజ్వేల్): చదువుల తల్లి కొలువైన వర్గల్ విద్యాధరి క్షేత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. అమ్మవారి సన్నిధిలో తన మనవరాళ్లు ఆర్షిక, అన్వికలకు శాస్త్రోక్తంగా అక్షరస్వీకారం జరిపించారు. అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఆలయ వర్గాలు వారికి సముచిత సన్మానం చేశారు. ఆయన వెంట జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు శశిధర శర్మ, పీఆర్టీ యూ నాయకులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వేమారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రశాంత్‌కుమార్ ఉన్నారు.

కౌడిపల్లి, వెల్మకన్న బస్సు ఆఫీసర్‌గా శ్రీనివాస్



యునిఫారం తీసుకుంటున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లితో పాటు వెల్మకన్న గ్రామ బస్ ఆఫీసర్‌గా కౌడిపల్లి బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్‌ను మెదక్ డిపో మేనేజర్ రవిచందర్ నియమించారు. శుక్రవారం మెదక్‌లో జరిగిన కార్యక్రమంలో సంబంధించిన మెటీరియల్‌ను అధికారులు అందజేశారు. ఆయా గ్రామాల్లో ఆర్టీసీ తమ సేవలను మరింత విస్తరించేదుకుగాను అధికారులు గ్రామాల వారీగా బస్ ఆఫీసర్లను నియమించినట్లు శ్రీనివాస్ తెలిపారు. కౌడిపల్లి, వెల్మకన్న గ్రామాల్లో విద్యార్థులు, దివ్యాంగులకు బస్‌పాస్‌లతోపాటు బస్ సౌకర్యాలపై గ్రామంలో ప్రచారం నిర్వహించి అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కొండపాక(గజ్వేల్): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ర్యాగల్ల దుర్గయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్‌లు అన్నారు. మండల పరిధిలోని రవీంద్రనగర్ గ్రామంలో మర్క రవి కుటుంబానికి మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబ, సర్పంచ్‌లు అమ్ముల రమేశ్, శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడెల మల్లేశం, నాయకులు రవీందర్, ముత్యంరావు, స్వామి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



బోనాల ఊరేగింపులో మహిళలు

టేక్మాల్(మెదక్): మండలంలోని బో దగట్టు గ్రామంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ కు ఘనంగా బోనాలను ఊరేగించారు. ఉదయం వేళల్లో అమ్మవారికి వేద బ్రాహ్మణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో బీర్లవారి నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ కల్పన, ఉపసర్పంచ్ బాషయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు సాయాగౌడ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

మెదక్ మెడికల్ కళాశాల ఏమైంది?

బీజేపీ రాష్ట్ర నాయకుడు తాళ్లపల్లి రాజశేఖర్



తాళ్లపల్లి రాజశేఖర్

మెదక్‌జోన్: తెలంగాణలో 13 మెడికల్ కళాశాలలు మంజూరు అయినా.. అందులో మెదక్ పేరు చేర్చకపోవటం ఎంతవరకు సమంజసమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, హైకోర్టు న్యాయవాది, తాళ్లపల్లి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య శాఖా మంత్రి హరీశ్‌రావు మాత్రం ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తానని గొప్పలు చెప్పుకుంటూ మెదక్ మొండి చేయి చూపారన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాత్రం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా పార్టీ టికెట్ వస్తుందా.. రాదా అని ఆలోచిస్తూనే వున్నారని ఎద్దేవా చేశారు. ఎంబీబీఎస్ చదవాలనుకునే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం 50 కొత్త వైద్య కళాశాలలకు అనుమతి ఇచ్చిందన్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మెదక్ జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

సంక్షిప్త వార్తలు

◆ **మడేలేశ్వర గుడి వద్ద నూతన బోర్**



నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ మడేలేశ్వర ఆలయం వద్ద మండల ప్రజా పరిషత్ నిధుల్లో భాగంగా శుక్రవారం నూతన బోర్ తవ్వకాలను ఎంపీపీ సిద్ధిరాములు, ఎంపీటీసీ లద్ద సురేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజ్యం, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బీజ్జా సంపత్, చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, ఆకుల బాలయ్య, రజక సంఘం సభ్యులు దుర్గయ్య, పరశురాములు, యాదగిరి, నర్సింలు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం**

చిలప్‌చెడ్(నర్సాపూర్): నిరుపేద కుటుంబానికి చెందిన ఓ ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని చండూర్ గ్రామానికి చెందిన మొల్ల రిహానా కూతురు వివాహానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశాడు. ఈ కార్యక్రమంలో నాయకుడు ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

◆ **గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బోల్తా**



కొల్చారం(నర్సాపూర్): అదుపు తప్పి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ సీసీరోడ్డుపై బోల్తా పడిన సంఘటన మండలంలోని సంగాయిపేట గ్రామ పంచాయతీ గిరిజన తండాలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం .. తండాలో కాలిపోయిన బోరు మోటర్‌ను తీసుకెళ్లేందుకు డ్రైవర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను సీసీ రోడ్డుపై నుంచి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా ఇంజన్ ముందు టైర్లు కిందికి దిగేయడం, సీసీని అనుకొని మట్టి లేకపోవడంతో అదుపుతప్పి ఇంజన్ భాగం సీసీ రోడ్డు కింద బోల్తా పడిందన్నారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డట్లు తండావాసులు తెలిపారు.

◆ **సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం**

నర్సాపూర్: సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చెప్పారు. పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు నాగరాజుగౌడ్ తన తల్లిదండ్రులు కమలమ్మ, వెంకటస్వామిగౌడ్‌ల జ్ఞాపకార్థం ప్రతీ శుక్రవారం అంబలి పంపిణీ చేస్తున్నారు. కాగా శుక్రవారం అంబలి పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుగౌడ్‌ను అభినందించారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

◆ **బోరుమోటార్ ఏర్పాటు**



టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ బీసీ కాలనీలోని గంపలవాడలో సర్పంచ్ నాయికోటి సుప్రజాభాస్కర్ ఆధ్వర్యంలో నూతన బోరు వేయించి శుక్రవారం సింగిల్ ఫేస్ మోటార్‌ను బిగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, నాయకులు కమ్మరి సిద్ధయ్య, చింత రవి, సలీం, భూమేశ్, సలావొద్దీన్, దొడ్ల సంతు, బుద్ధయాదగిరి, చెందయ్య, రాములు, కిష్టయ్య, అశోక్, విఠల్, కమర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **పీఆర్ఏఈకి ఘనంగా వీడ్కోలు**

వర్గల్(గజ్వేల్): సొంత రాష్ట్రం బీహార్‌లో ఉద్యోగం రావడంతో వర్గల్ మండల పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న నిజాముల్‌హక్ సిద్దిఖీ ఇటీవల తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం వర్గల్ రైతువేదికలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆయన సేవలను ప్రశంసించారు. ఘన సన్మానం చేశారు.

మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

విద్యార్థుల ఇళ్ల వద్దకు టీచర్లు



పేటలోని ప్రియాంక కాలనీలో పిల్లలతో ఉపాధ్యాయులు

రామాయంపేట(మెదక్): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండలంలోని కోనాపూర్ గ్రామంలో టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు పాఠశాల హెచ్‌ఎం ఐరేని రవీందర్‌గౌడ్ వారితో మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎన్నో లాభాలున్నాయన్నారు. ఉచిత పుస్తకాలు, ఉపకార వేతనాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, ఇతర సదుపాయాలు కలుగుతాయన్నారు. ఆయన వెంట టీచర్లు మహేశ్వరి, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో సర్పంచ్ స్వరూప, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సాజిద్‌పాషా, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ సునీత, ఉపాధ్యాయులు శివశంకర్, రాజేశ్వర్‌రావు, పరశురాం, రాధిక, గ్రామస్తులు ఈశ్వరప్ప, బాలయ్య, రాజేశ్వర్‌గౌడ్, శివ, శంకర్, వీరన్న తదితరులు ఉన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రం అల్లాదుర్గంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో హెచ్ ఎం విఠల్, అంగన్‌వాడీ టీచర్లు సంతోష, సక్కుబాయ్, జ్యోతి, సుజాత, మంజుల, పూర్ణిమా, భారతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్నశంకరంపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో బడిబాట నిర్వహించిన కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బాలశేఖర్ తదితరులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేట మండలంలో బడిబాట కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం పేటతో పాటు ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు వివరించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు మారుతి, జనార్దన్, ఉపాధ్యాయులు రామకృష్ణాగౌడ్, సిద్దిరాములు, ప్రమోద్, రాధాకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో..



అల్లాదుర్గంలో ..